హైదరాబాద్ వార్త








చెరువు సమీపంలో బోర్లు వేసి నీటిని తరలిస్తున్న దృశ్యం

# ఆ నీళ్లు తాగుతున్నారా...తస్మాత్ జాగ్రత్త!

- విషతుల్యంగా మారిన మాదాపూర్ సున్నంచెర్వు నీళ్లు
- 12రెట్లు అధికంగా సీసం..
- మరగబెట్టినా వదలని కాలుష్యం
- బోర్లు వేసి నీటిని హాస్టళ్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న హైడ్రా, పిసిబి

**హైదరాబాద్, జూన్ 27,ప్రభాతవార్త:** మాదాపూర్లోని సున్నం చెరువు చెంత బోర్లు వేసి.. ఆనీటితో ప్రజల ఆరోగ్యానికి కన్నం పెడుతున్నారు నీటి వ్యాపారులు. అక్రమంగా బోర్లు వేసి.. కలుషిత జలాలతో మాధాపూర్ పరిసరాల్లో ఉన్న హాస్టళ్లలో సరఫరా చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌ను అనారోగ్యం పాలు చేస్తున్నారు. ఐఐటీతో పాటు.. వైద్య విద్యనభ్యశించడానికి ఉత్తమ ర్యాంకులు రావాలని ఆశిస్తూ అహర్నిశలూ కష్టపడుతున్న విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.ఇటీవల సున్నం చెర్వును పునరుద్ధరించే క్రమంలో ఈ హైడ్రా అధికారులు ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయో అనే అంశాన్ని పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేయించింది. దీంతో సీసం, కాడ్మియం, నికెల్ లోహాల మోతాదులు అధికంగా ఉన్నాయని ఈ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పీసీబీ హెచ్చరించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉండాల్సి న మోతాదులో కాకుండా.. రెండింతలు, మూడింతలు అధికంగా ఉండి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయని వెల్లడైంది.

## 12 రెట్లు అధికంగా సీసం..

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.01 మిల్లీగ్రాముల సీసం ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాని సున్నం చెరువు చుట్టూ ఉన్న బోరు నీటిలో 0.073 -0.122 ఉన్నట్టు పీసీబీ గుర్తించింది. దీంతో పిల్లల మెదడు చురుకుతనంపై ప్రభావం, జ్ఞాపిక శక్తిని తగ్గిస్తుంది. రక్తహీనతకు కారణమవ్వడమే కాకుండా.. బాల్యం, యవ్వన దశలోనే కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, సంతానోత్పత్తిపైనా ప్రభావం చూపుతాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే కాడ్మియం 2 నుంచి 3 రెట్లు అధికంగా ఉందనిఇది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. మూత్రం ద్వారా ప్రొటీన్లు పోవడంతో ఎముకల బలహీనతకు దారి తీస్తు క్యాన్సర్ వ్యాధికి కారణమోతుందని ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. అలాగే రెండురెట్లు అధికంగా నికెల్ ఉన్నట్లు తెలింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.02 మిల్లీగ్రాముల నికెల్ ఉంటే ఫర్వాలేదు కాని సున్నం చెరువు చెంత ఉన్న బోర్లలో 0.038 -0.046 అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. దీని ద్వారా చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. కాలేయం దెబ్బతింటోందని తద్వారా మూత్రపిండా లు దెబ్బతింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక ఒత్తిడికి గురై చిన్న వయసులోనే రక్తపోటు కు కూడా కారణమోతుందని వైద్యులు చెబుతున్నారు.

## మరగబెట్టినా వదలని కాలుష్యం..

సహజంగా నీటిని మరగబెట్టి తాగండి అంటారు. కాలుష్య సాగరాల చెంత ఉన్న బోర్లనుంచి వచ్చే నీటిని మరబగెట్టినా ప్రయోజనం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో సూక్ష్మక్రిములు నశించినా ..సీసం కాడ్మియం నికెల్‌వంటి భారలోహాలు కరగకపోగా మరింత దగ్గరగా మారి ప్రమాదకరంగా పరిణమిస్తాయిన హెచ్చరిస్తున్నారు. సున్నం చెరువు చెంతనే కాకుండా నగరంలోని కాలుష్య సాగరాలు, మురుగు కాలువ చెంతన నివాసం ఉన్న ప్రాంతాల్లో భూగర్భ జలాలంతటా ఇదే పరిస్థితి ఉందని పిసిబి పరిశోధనల్లో వెల్లడైంది. సున్నం చెరువు చెంత బోరునీటిని తాగునీటి అవసరాలకు అమ్ముతున్న వారిపై కేసు కూడా హైడ్రా పెట్టించింది.

## సున్నం చెరువుకు మొదటి ప్రాధాన్యం..

ఇంతటి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నందునే హైడ్రా సున్నం చెరువు పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యతనిచ్చింది. నగరంలో చేపడుతున్న 6 చెరువుల (మాధాపూర్లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్లోని నల్ల చెరువు, అంబర్పేటలోని బతుకమ్మకుంట, పాత బస్తీలోని బమృక్ నుద్దౌలా చెరువు) పునరుద్ధరణలో సున్నం చెరువు ఉంది. శేరిలింగంపల్లి, కూకట్పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపే ట, అల్లాపూర్ గ్రామాల మధ్య సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు ను కాలుష్యం నుంచి కాపాడి.. మంచి నీరు నిలిచేలా దాదాపు రూ. 10కోట్లతో హైడ్రా అభివృద్ధి చేస్తోంది.

# వైభవంగా జగన్నాథ రథయాత్ర

- -హరేకృష్ణ హరేకృష్ణ అంటూ భక్తుల నామస్మరణతో మారుమ్రోగిన ఇందిరాపార్కు చౌరస్తా
- -రథయాత్ర ప్రారంభానికి హాజరైన ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




**ముషీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** అబిడ్స్ ఇస్కాన్ ఆలయ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమయిన ఈ రథయాత్ర లో ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొని, రోడ్డు శుభ్రం చేసి, తాళ్లతో రథాన్ని ముందుకు లాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 46 సంవత్సరాల క్రితం ఐదు మందితో ప్రారంభమయిన ఈ జగన్నాధుని రథయాత్ర నేడు ఐదు వేల మంది భక్తులతో నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు అబిడ్స్ ఇస్కాన్ దేవాలయ ప్రతినిధులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం రథయాత్రలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇస్కాన్ దేవాలయం వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ యాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్లను శుభ్రం చేసి, అందమైన పెద్ద పెద్ద రంగవల్లికలతో రోడ్లను అలంకరించారు. రథయాత్రలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రాఫిక్ సమస్య ఎక్కడా తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ వరదకృష్ణదాస్, ప్రతినిధులు సీతారాం దాస్ ప్రభు, శంభువైష్ణవ్‌దాస్, విష్ణుప్రసాద్ ప్రభు, హనుమాన్, విజయ్ పాల్గొన్నారు.



# 'పిజెఆర్ ఫ్లైఓవర్ ' రెడీ..

- -ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మాణం
- -నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



ప్రారంభానికి సిద్దంగా ఉన్న పిజెఆర్ ఫ్లైఓవర్

**హైదరాబాద్, జూన్ 27,ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ వరకు చేపట్టిన (శిల్పాలేఔట్ ఫేజ్ 2)పిజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభానికి సిద్దమైంది. నేడు సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఔటర్ రింగ్ రోడ్ (ఆర్) నుండి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయిన నేపథ్యంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతోపాటు ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది.కాగా ఈ ఫ్లైఓవర్‌ను ఎస్ఆర్‌డిపి కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఇది1.2 కి.మీ పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇదిఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవస్థాయి నిర్మాణం. క్రింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, దాని పైన శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంది, ఇప్పుడు దాని పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించబడింది.దీన్ని వల్ల గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను చాలా వరకు తగ్గిస్తుంది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ హాఫీజ్‌పేట్ మార్గాలకు వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. ఇది హైటెక్ సిటీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా చేరవలసిన గమ్యస్థానాలను వేగంగా చేరుకోవచ్చు. కొండాపూర్ ప్రాంతం నుండి, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు గచ్చిబౌలి వద్ద ఎటువంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా నేరుగా చేరుకోవచ్చు.

# డ్రంకైన్ డ్రైవ్ కేసులో 133మందికి జైలు

**హైదరాబాద్, జూన్27, ప్రభాతవార్త:** ప్రమాదాలు జరగకుండా రోడ్డుభద్రతపై ఈనెలలో నగరవ్యాప్తంగా చేపట్టిన డ్రంకైన్‌డ్రైవ్‌లో బ్రీత్ ఎనలైజర్స్ పరీక్షల్లో మోతాదుకు మించి ఉన్న 133మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించినట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ పేర్కొన్నారు. బంజారాహిల్స్, జుబ్లీహిల్స్,మాదాపూర్, సికింద్రాబాద్, అమీర్‌పేటతో తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో 3353 మంది వాహనదారులు పట్టుబడినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అంతకు ముందుతో కలిపి 5321 డ్రంకైన్‌డ్రైవ్ బాధితులను కోర్టులో హాజరుపరచడంతో ముగ్గురికి నాలుగు రోజుల జైలు కాగా ఇద్దరికి పది రోజులు, 128మందికి ఒక రోజు నుంచి ఆరు వరకు శిక్ష విధించగా.. 25న ఒక్కరోజే 38 మందిని జైలుకు పంపించినట్లు తెలిపారు. అయితే మిగత బాధితులందరికి కలిపి రూ.1,14,87000ల జరిమానాలు విధించినట్లు వివరించారు.

# దేవదాసి చుట్టూ అల్లుకున్న కథ సిరికాకొలను చిన్నది



**రవీంద్రభారతి, జూన్ 27 ప్రభాతవార్త :** శ్రీకృష్ణదేవరాయలు కృష్ణాజిల్లాలో నెలవైన శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు దేవాలయాన్ని సందర్శించిన అనంతరం ఆముక్తమాల్యద కావ్యరచన ఆరంభించారన్నది ప్రతీతికాగా అదేకాలంలో అలువేణి అనే దేవదాసి చుట్టూ ఆల్లుకున్న కథ సిరికాకోలను చిన్నది. దేవదాసి వ్యవస్థలో పుట్టిన అలువేణి తల్లి అభీష్టానికి వ్యతిరేకంగా శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువునే భర్తగా భావించి ఆ దేవాలయంలో సేవలుచేస్తూ ఉంటుంది. ఆ ప్రాంత మండలాధీశుడు మార్తాండశర్మ అలువేణిపై వ్యామోహం పెంచుకుని మహావిష్ణుగా ఆభరణాలు ధరించి ఆమెను నమ్మించి జీవనం సాగిస్తాడు. చివరకు కృష్ణదేవరాయలు సభలో అలువేణి గర్భవతిగా బయటపడడం,,, ఇందుకు కారణమైన శర్మను అలువేణి తల్లి ఆమె మిత్రులు శిక్షించడంతో కథ ముగుస్తుంది. విశ్వవిఖ్యాత గేయరచయిత వేటూరి సుందరరామమూర్తి చారిత్రిక, జానపద, పౌరాణికాల సమ్మిళితంగా అద్భుతమైన సిరికాకోలను చిన్నది గీతాన్ని వ్రాయగా భార్గవి పరమేశ్వరన్ సహకారంతో ప్రఖ్యాత నాట్యగురువు స్మితమాధవ్ నృత్యదర్శకత్వం వహించి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, రాగ సప్త స్వరం, పర్ణ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారి ప్రయోగాత్మకంగా ఈ గీతాన్ని నృత్యరూపకంగా ప్రదర్శించారు. 18 దృశ్యాలుగా సుదీర్ఘంగా సాగిన ఈ నృత్యరూపకం మహామహులైన సంగీతజ్ఞులు సంగీత రూపకల్పన చేయడం, వేటూరి సాహిత్యం తోడవడంతో ప్రేక్షకులను ఆసాంతం ఆకట్టుకుని మంత్రముగ్ధులను చేసింది. స్మితమాధవ్ ప్రధానపాత్రలో రాణించగా 48మంది ఆమె శిష్యులు తదితర పాత్రలతో అ ద్భుత నాట్యసహకారంతో మరింత రక్తికటించా రు. ఈ సందర్భంగా జరిగిన సభాకార్యక్రమానికి రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడిహరికృష్ణ, విద్యావేత్త ప్రీతిరెడ్డి, సినీరచయిత భార్గవి, డా. సతీష్‌రెడి, వేటూరి రాజ్యలక్ష్మి తదితరులు అతిథులుగా పాల్గొని కళాకారులను, ముఖ్యంగా ప్రధానపాత్రధారి, నాట్యగురువు సిత్మ మాధవ్‌ను ప్రశంసించి శుభాభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.

# బేగంపేట ఎయిర్‌పోర్టు చుట్టూ ఉండే వాళ్లకు అలర్ట్

## -ఆ బిల్డింగ్‌లు కూల్చేందుకు రంగం సిద్ధం..!

**హైదరాబాద్,జూన్ 27 ప్రభాతవార్త** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంతో ఏవియేషన్ శాఖ అలర్ట్ అయ్యింది. ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్టు చుట్టూ ఉండే కాలనీలకు కొన్ని ప్రతిపాదనలతో కూడిన గెజిట్ రిలీజ్ చేసింది. బేగంపేట్ ఎయిర్ పోర్ట్ చుట్టూ ఉన్న మల్టీ ఫ్లోర్ బిల్డింగ్‌లు (బహుళ అంతస్తుల), చెట్లను తొలగించనున్నట్లు గెజిట్ (రాజపత్రం) విడుదల చేసింది. ఇందుకు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లో తెలియజేయాలని కోరింది. పౌర విమాన మంత్రిత్వ శాఖ లేటెస్ట్‌గా విడుదల చేసిన రాజపత్రం పై కంటోన్మెంట్ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నుంచి వికాస్ మంచ్ యూనియన్ నుంచి అభ్యంతరాలు పంపిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ అశంపై కాలనీ వాసులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు అనుసంధానంగా ఉన్న కాలనీలు, బస్తీల్లో కూడ ఈ రూల్స్ అమలు చేస్తే .. కాలనీల్లోని బహుళ అంతస్తుల భవనలు కూల్చవలసిన పరిస్థితి ఉంటుందని.. చాలా ఏళ్లుగా ఇక్కడ కాలనీలు, సొసైటీలు డెవలప్ అ య్యాయని అన్నారు. ఉన్నట్లుండి ఇప్పుడు కూల్చేస్తామంటే లక్షల మంది నష్టపో తారని అన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని తెలిసే బేగంపేట్ నుంచి మార్చి శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించారని తెలిపారు. ప్రస్తుతం బేగంపేట్ ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి, మంత్రులు, అధికారులు, సైనిక విమానాలే ఆగుతున్నాయని.. కాలనీ వాసుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుండిగల్‌కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా బేగంపేట ఎయిర్ పోర్ట్ ల్యాండ్‌ను ప్రభుత్వనికి కేటాయిస్తే నిరుపేదలకు ఇండ్లు కట్టించే అవకాశం దక్కుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వంద పడకల ఆసుపత్రికి స్థలం అప్పగింత

## -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతికి స్పందించిన నూతన కలెక్టర్



కలెక్టర్ మను చౌదరితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావ

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 27, ప్రభాతవార్త** కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఎట్టకేలకు ఆరోగ్య శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నుంచి హౌసింగ్ బోర్డు పరిధిలోని ఆసుపత్రి స్థలాల్ని స్వాధీనం చేసుకోవాలని, ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలుమార్లు ఆరోగ్య శాఖ అధికారులను, జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మను చౌదరిని గత గురువారం కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి మాధవరం కృష్ణారావు కలిశారు. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. హౌసింగ్ బోర్డుకు చెందిన ఒక ఎకరం 17 గుంటల విలువైన స్థలాన్ని వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించినప్పటికీ ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం స్థలాన్ని స్వాధీనం కూడా చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌తో పాటు పలువురు అధికారులు వచ్చి ఆసుపత్రికి కేటాయించిన స్థలాల్ని స్వాధీనం చేసుకున్నట్లు హౌసింగ్ బోర్డు వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్ బాబు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేయడమే కాకుండా స్థలాన్ని స్వాధీనం చేసే విషయంలో చొరవ తీసుకున్న మాధవరం కృష్ణారావును హౌసింగ్ బోర్డు వాసులు అభినందించారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకొనున్నారు.

### కలెక్టర్‌కి ధన్యవాదాలు...

ఆసుపత్రి స్థలం స్వాధీనం విషయంలో అడిగిన వెంటనే స్పందించి వారం రోజుల్లోనే స్థలాల్ని స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ మను చౌదరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు

# పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## -తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్



పంచాయితీరాజ్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ ఉద్యోగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఖైతరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం "ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలు నుండి ఆగిపోయిన వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని 15 లక్షలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం పేరుతో నిర్వహించిన ఈకార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, చాగంటి వెంకటయ్య, పాలడుగు సుధాకర్ దంతాల మండలం నేతలు యాకన్నాతో పాటు పలు సంఘాల నేతలు పాల్గొన్నారు

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## -డిప్యూటీ కమిషనర్ రవి కుమార్



**అత్తాపూర్ జూన్27,ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దొమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బన్సీలాల్ నగర్‌లో ఫాగింగ్ కార్యకలాపాలను డిసి రవి కుమార్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దోమల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు.మీ ప్రాంతాల్లో దొమలు బెడద ఉంటే తమకు సమచారం అందించాలని సూచించారు. వర్షకాలంలో నీటి నిల్వతో దోమలు పుట్టుకోస్తాయని కావున వాటిని నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బేగంపేట ఎయిర్‌పోర్ట్‌ను దుండిగల్ ఎయిర్‌పోర్ట్‌కు తరలించాలి : వికాస్‌మంచ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు

**కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త:** బేగంపేట ఏయిర్‌పోర్ట్‌ను దుండిగల్ ఏయిర్‌పోర్ట్‌కు తరలించాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం మహేంద్రహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఏయిర్ పోర్ట్ సంస్థల నూతన నిబంధనలు 2025 చట్టం అమలును బేగంపేట ఏయిర్‌పోర్ట్‌కు అమలు చేయకూడదన్నారు. బేగంపేట విమానాశ్రయం నగరం నడిఒడ్డులో ఉండటం వల్ల విమానాల రాకపోకలకు, పౌరుల భద్రతకు ఇబ్బంది అయ్యే అవకాశాలు ఉన్నందు వల్ల శంషాబాద్ ఏయిర్‌పోర్ట్‌కు మార్చడం జరిగిందన్నారు. వివిఐపీల కోసం బేగంపేట విమానాశ్రయాన్ని దుండిగల్ ఏయిర్‌పోర్ట్‌కు తరలించాలన్నారు. దుండిగల్‌కు బదిలీ చేసిస్తే నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడదన్నారు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం సాంకేతిక లోపంతో జరిగిందన్నారు.కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రతినిధులు ఎలగంటి దేవేందర్, ఫసి,అంబాల శ్రీనివాస్,మధుసూధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,గిరిధర్, వాహిద్, సతీష్,ప్రకాశ్, సాయిబాబా పాల్గొన్నారు.

### జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : తలసాని



సంగీత్ చౌరస్తాలోని ఇస్కాన్ టెంపుల్ వద్ద జగన్నాథ రథ యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**అడ్డగుట్ట,జూన్ 27 ప్రభాతవార్త:** జగన్నాథుడి అశీసుస్సలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలోని ఇస్కాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన జగన్నాథ రథయాత్రను తలసాని ప్రారంభించారు. అనంతరం ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు హరిక్రిష్ణదాస్, సురేశ్, రాధికపతి ప్రభులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు తలసాని మహేశ్ యాదవ్, ఆనంద్ పాటిల్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు : ఎమ్మెల్యే శ్రీగణేష్





బొల్లారం జూనియర్ కళాశాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించగలుగుతారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం బొల్లారంలో కోట్లాధి రూపాయల వ్యయంతో నిర్మించిన గ్లాండ్ ఫార్మా కంపెనీ సి.ఎస్.ఆర్. నిధులతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎన్నో విజయాలు సాధించాలన్నారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని అధ్యాపకులకు చూసించారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్టీ రఘురామన్,డిఐఈఓ కిషన్, కార్యదర్శియాదగిరి, ప్రిని స్పాల్ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు చింతల వేణుగోపాల్ రెడ్డి, జయప్రకాశ్, అరవింద్, మురళీ ముదిరాజ్ పాల్గొన్నారు.

### రామాలయంలో శిల్పాల తయారీని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 27, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి గ్రామంలోని రామాలయంలో రాజగోపురానికి ఇరువైపులా ప్రతిష్టించనున్న శ్రీ హనుమాన్, గరుడ విగ్రహాల తయారీ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం పరిశీలించారు. విగ్రహాలు ఐదు అడుగుల పీఠంపై 18 అడుగుల ఎత్తులో ఉండనున్నట్లు సమాచారం. ఈ విగ్రహాల శిల్పల తయారీ తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం వద్ద జరుగుతోంది. పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అక్కడికి వెళ్లారు. ఆయనతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ నాయినేని తులసిరావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, రాధాకృష్ణ తదితరులు కూడా ఉన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రదేశం. దీనిని మరింత భవ్యంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. విగ్రహాల ప్రతిష్ట అనంతరం ఆలయం మహాకవాటానికి ప్రత్యేక శోభ చేకూరనుందనీ ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చార్మినార్. జూన్.27,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీని శుక్రవారం పాతబస్తీ కీ చెందిన కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే నాయకులకు పార్టీ. నామినేట్ పదవులలో తగిన ప్రాధాన్యత తప్పకుండా లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో బహదూర్ పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పులిపాటి రాజేష్ కుమార్.చార్మినార్ కాంగ్రెస్ ఇంచార్జీ ముజీబుల్లా షరీఫ్.యాకు తపుర ఇంచార్జీ కె.రవిరాజ్ పాల్గొన్నారు.

### నేడు సీతాఫల్‌మండిలో ఆత్మీయ సమ్మేళనం

**సికింద్రాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో సికింద్రాబాద్ ప్రజలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనినా సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ఆదం సంతోష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సమ్మేళనంలో పార్టీలకతీతంగా మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ప్రతి ఏడాది జరుగుతున్న వేడుకలకు విభిన్నంగా ఈ సమ్మేళనం ఉంటుందని తెలిపారు.

## కూకట్‌పల్లి డివిజన్ బిజెపి నూతన కార్యవర్గం నియామకం

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 27, ప్రభాతవార్త**

పదవులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, కాలనీలు, బస్తీలలోని సమస్యలపై పోరాడుతూ, కాషాయజెండా ఎగరవేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. పటేల్ కుంట పార్కు వద్దగల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటన, వికసిత్ భారత్ లక్ష్యంపై కార్యశాల కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏం రవికుమార్ యాదవ్ పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేసి, వికసిత్ భారత్ లక్ష్యంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు శివ గౌడ్, కవిత, ప్రశాంత్ మురళి, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ యాదవ్, సంపత్, కార్యదర్శులు కిరణ్, రజిని, సురేష్, మహేష్, కోశాధికారి విజయ్ బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశంలో అధికారాన్ని చేపట్టి 11 ఏళ్ల సుపరిపాలన పూర్తైన నేపథ్యంలో ప్రతి బూత్ లోనీ కార్యకర్తలు పర్యటించి ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీ బస్తీలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్‌ఎంసి, అసెంబ్లీ, పార్లమెంట్ ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాజిరెడ్డి, శ్రీలత, కవిత, గోవర్ధన చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.



బిజెపి నూతన కార్యవర్గ సభ్యులు

### రేపు తెలంగాణ నాయర్ సేవా సొసైటీ ప్రారంభం



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సొసైటి ప్రతినిధులు

**సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా నిస్వార్థంగా సామాజిక సేవకు పర్యాయపదంగా కొనసాగుతున్న తెలంగాణ నాయర్ సేవా సొసైటిని ఈ నెల 29వ తేదీన కాప్రాలోని ఎర్ర లలిత ఫంక్షన్ హాల్‌లో ప్రారంభిస్తున్నామని సొసైటి ప్రతనిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటి అధ్యక్షుడు కె.సురేంద్రన్, ప్రధాన కార్యదర్శి ఎం.కె.శశికుమార్ తదితరులు ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గోవా గవర్నర్ పి.ఎస్.శ్రీధరన్ పిళ్లై పాల్గొంటారని, అలాగే గౌరవ అతిథులుగా పార్లమెంట్ సభ్యుడు ఎన్.కె.ప్రేమ్‌చంద్రన్, ప్యూచర్ ఇండియా ఫౌండేషన్ ఛైర్మన్ కె.విజయచంద్రన్ హాజరవుతారని చెప్పారు. వంద సంవత్సరాల క్రితం ప్రముఖ సామాజిక వేత్త మన్నతు పద్మనాభన్ స్థాపించడం జరిగిందని, దేశ వ్యాప్తంగా 8వేల శాఖలతో ప్రజలకు సేవలు అందిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల మంది నాయర్స్ నివసిస్తున్నారని వారిని సంఘటితం చేసి సేవలు అందించేందుకు ఈ సొసైటిని ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటి ప్రతినిధులు పి.సేతుమాధవన్, మోహన్ పి.నాయర్, సికెపి మీనన్ పాల్గొన్నారు.

### పూల్‌బాగ్ ఇండ్లు మంజూరు చేయాలి



కలెక్టర్ హరిచందన దాసరిని కలిసిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

**గన్‌ఫౌండ్రి,జూన్ 27ప్రభాతవార్త:** గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్ బస్తీలో నిర్మించి ఉన్న కొన్ని ఇండ్లు సుదీర్ఘకాలంగా అలాంట్‌మెంట్ చేయకుండా పెండింగ్‌లో పెట్టినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని కలిసి గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా విన్నవించారు.అందుకు ఇక్కడ కలెక్టర్ కొనసాగిన అనుదీప్‌దురిశెట్టి ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా ఆర్.డి.ఓ,స్థానికతహసీల్దార్ రెవెన్యూ సిబ్బంది స్థానికంగా ఉన్న వారికి ఇండ్లను మంజూరు చేస్తూ ప్రక్రియ కొనసాగుతున్నతరుణంలో కలెక్టర్ బదిలీ జరిగింది. అందులో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరిని మర్యాద పూర్వకంగా కలిసి గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,బిజెపి దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా,స్థానిక బస్తీ నాయకులు నిర్మల్ రాజ్,సుజిత్,ఇక్బాల్,సాయిగౌడ్,శేఖర్‌రాజ్ తదితరులతో కలిసి ఇండ్ల అలాంట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి పట్టాలు అందచేయాలని విన్నవించినట్లు చెప్పారు.

### సీతాలమాత దేవాలయంలో కార్పొరేటర్ పూజలు

**పురానాపూల్,జూన్ 27ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని పేట్లబుర్జులోని సీతాలమాత దేవాలయంలో అమ్మవారికి పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగానే ఈయేదు కూడాడివిజన్ పరిధిలోని ఆలయాల వద్ద పూజలు చేసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.స్థానిక ఎంపి అసదుద్దీన్,ఎమ్మెల్యే మీర్ జుల్ఫకర్‌అలీ సహకారంతో అభివృద్ధి పనులు చేయడం చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ కమిటి నిర్వాహకులు బాబు సింగ్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్‌ను శాలువ కప్పి సన్మానించారు.కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### విద్యాశాఖలో పదోన్నతులు



విద్యాశాఖ ఆర్‌జెడిఎస్‌ఇ విజయలక్ష్మిని కలిసి బొకె అందచేస్తున్న టిఎన్‌జిఒ విద్యాశాఖ ప్రతినిధులు

**బేగంబజార్,జూన్ 27ప్రభాతవార్త:** చార్మినార్ జోన్ విద్యాశాఖలో విధులను నిర్వహిస్తున్న కొంత మందికిపదోన్నతి కల్పించడం పట్ల విద్యాశాఖ ఆర్‌జెడిఎస్‌ఇ విజయలక్ష్మిని తెలంగాణ నాన్ గజిటెడ్ విద్యాశాఖ విభాగం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందచేశారు. ఈసందర్భంగా విద్యాశాఖ టిఎన్‌జిఒఅధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్,కార్యదర్శి బాస్కర్‌లు మాట్లాడుతూ విద్యాశాఖ విభాగంలో విధులను నిర్వహిస్తున్న ఐదుమందికి పదోన్నతులు వచ్చినట్లు తెలిపారు.కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేన్ సహకారంతో పదోన్నతులు రావడం జరిగిందన్నారు.అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ అధికారిణి (డిఈఒ) రోహిణిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రవి,రుగేష్,ఇషాక్‌ఖాన్, మోహిన్,శ్రీనివాస్‌బాబు, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



బోయిన్‌పల్లి హిందూ స్మశాన వాటికిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త:** స్మశాన వాటికల అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా దాతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సాయినాథ్ ఇండస్ట్రీ అధినేత అశోక్ నిధులతో ఏర్పాటు చేయనున్న షెడ్డు నిర్మాణం పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్, చిన్నతోకట్ట జి.ఎం.అజయ్య, స్మారక స్మశాన వాటిక ప్రతినిధులు సదానంద్ యాదవ్, అశోక్ యాదవ్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు



బోయ బస్తీలో కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి

**అడ్డగుట్ట,జూన్ 27 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో అతి పెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్టలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని ప్రాంగణంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం సన్నాహాలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని బోయ బస్తీలోని కమ్యూనిటీ హాల్‌కు వారం రోజుల క్రితం తాత్కాలికంగా సిఫ్ట్ చేశారు. ఇందులో టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం వంటి ప్రాధమిక సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తాత్కాలికంగా బోయ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో టాయిలెట్స్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలని అందులో పనిచేస్తున్న సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి : కార్పొరేటర్



బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, జూన్ 27 ప్రభాతవార్త:** అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకుని వెళుతున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్‌లో బోర్‌వెల్ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్‌కు స్థానికులు సమస్యలను వివరించారు. 15లక్షలు వ్యయంతో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని జితేందర్‌నాథ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటుగా కాంగ్రెస్ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్, సతీష్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పివి ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి మార్గం



పీవీ.నర్సింహారావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:**

భారత ప్రధాని గా పి వి నరసింహారావు తన సహచర ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్‌తో కలసి అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు తదుపరి కాలం లో దేశ అభివృద్ధికి మార్గం వేశాయని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పూర్వ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సంగీత నాట్య వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా పూర్వ ప్రధాని పి వి నరసింహా రావు యాది లో పేరిట సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళావి ఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు ఇన పి వి రాజకీయ తాత్విక వేత్త అన్నారు మెజారిటీ లేకున్నా అందరినీ కలుపుకు పోతూ ఐదేళ్ల పూర్తి కాలం ప్రధానిగా కొనసాగిన పి వి వివాద రహితుడు నిరాడంబరుడు అని వివరించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సంఘ సేవకుడు పి ఎస్ అర్ మూర్తి, గాయని రమాదేవి, లతా వర్మ పాల్గొన్నారు

## బిసినేత యుగేందర్‌గౌడ్‌పై జరిగిన దాడిని ఖండించిన బిసి సంఘాలు

**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త**

బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్‌పై జరిగిన దాడిని తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య గౌడ్‌లు తీవ్రంగా ఖండించారు.ఈ దాడిని పిరికిపందన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు.శుక్రవారం చిక్కడపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి జిల్లా కొత్తకోట కేంద్రంగా నిత్యం ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న రాచాల యుగంధర్ గౌడ్‌పై నిన్న అర్ధరాత్రి జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అధికారుల అవినీతి పై అమాయక బీసీలపై రాజకీయ నాయకుల ఆగడాలపై ఎన్నో పోరాటాలు చేస్తూ బాధితులకు అండగా ఉంటూ ప్రజాధరణ పొందుతున్న యుగంధర్ గౌడ్ పై భౌతికదాడులను తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ దాడులకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ దాడి జరిగిన దాదాపు 20 గంటలు అవుతున్న దాడికి పాల్పడిన దుండగులను పట్టుకోలేకపోవడం దారుణమైన చర్యని ఇది పూర్తిగా పోలీసు వైఫల్యం నిర్లక్ష్యంగా భావిస్తున్నామని యుగంధర్ పై భౌతిక దాడిని రాష్ట్రంలో మొత్తం బీసీ కుల సంఘాలు ఉద్యోగ విద్యార్థి మహిళా సంఘాలపై దాడిగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేశ్వర్ గౌడ్, ఎంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్ గౌడ్,పోతగాని ఐలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బిసి కుల సంఘాల జేఏసీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, చిత్రంలో అయిలి వెంకన్నగౌడ్, ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

## పూర్వీకులు అందించిన సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

**-శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి**





సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావును సత్కరిస్తున్న శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి

**చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:**

పూర్వీకులు అందించిన సనాతన ధర్మాన్ని ఆచారాలను, వ్యవహారాలను అందిపుచ్చికొని వాటిని పరిరక్షించేందుకు ముందుకు రావాలని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్కృతిరత్న, డా. కె.ధర్మారావు కు అభినందనసత్కార కార్యక్రమమే జరిగింది. ధర్మా రావు రచయితగా, నటుడుగా, లఘు చిత్ర నిర్మాత, తెలుగు సంస్కృతి,కళా సినీ, ఆధ్యాత్మిక రంగాలలో విశేషంగా కృషి చేసారని ప్రశంసించారు. అంతర్జాతీయ నిర్వాహకులుగా, అవిరళ బహుముఖ సేవలందిస్తున్న కె.ధర్మారావు ప్రపంచ అగ్ర తెలుగు సాంస్కృతిక, సేవాసంస్థ తానా ఆహ్వానం మేరకు జూలై 3,4,5 తేదీలలో మహాసభలకు ఎంపిక కావడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో రచయిత,వక్త, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ పూర్వ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, పోలీస్ ఉన్నతాధికారి రాందాస్ తేజావత్ , తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త , బ్రహ్మశ్రీ డాక్టర్ హనుమంతరాయ శర్మ, నిర్వాహక సంస్థ అధినేత మోహన్ కుమార్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదు : మత్తయ్య





విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న క్రైస్తవ సంఘ నేతలు జెరుసలేమ్ మత్తయ్య

**కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త:**

క్రైస్తవ మత శ్వేచ్ఛ హక్కులపై భంగం వాటిల్లకూడదని క్రైస్తవ సంక్షేమ సంఘం కన్వీనర్ జెరుషలేమ్ మత్తయ్య, హై కోర్టు న్యాయవాధి సుధీర్,దాసరి గ్లోరి ఆనంద్‌లు తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్, తేజోమయ,స్యామెల్, ఇజ్రయల్ తదితరులు పాల్గొన్నారు.

### స్ట్రీట్ వెండర్స్‌ను ఆదుకోవాలి : కార్పొరేటర్ సునీత



స్ట్రీట్ వెండర్స్ సమస్యలు పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బాధితులు

**కంటోన్మెంట్,జూన్ 27 ప్రభాతవార్త:** ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న స్ట్రీట్ వెండర్స్‌కు న్యాయం చేయాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత డిమాండ్ చేశారు. శుక్రవారం మెట్టుగూడ,తార్నాక మధ్యలో ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్ట్రీట్ వెండర్స్‌నాస్వీ ఆధ్వర్యంలో కింద్రాబాద్ జోనల్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొని వారికి మద్ధతుగా నిలిచారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి జిహెచ్‌ఎంసి నుండి గుర్తింపు కార్డులు జారీ చేసినప్పటికి వాటిని లెక్క చేయకుండా ట్రాఫిక్ పోలీసులు తొలగించడం సరైంది కాదన్నారు. చిరు వ్యాపారాలను తొలగించడంతో బ్యాంక్ రుణాలు చెల్లించలేక,భార్య,పిల్లలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి బండ్లను తొలగించకుండా, వారి పొట్ట కొట్టకుండా న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.అనంతరం జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. మెట్టుగూడ స్ట్రీట్ వెండర్స్‌ను ఆధుకోవాలని, ట్రాఫిక్ పోలీసుల వైఖరి నసించాలని,స్ట్రీట్ వెంటర్స్ ఐక్యత వర్ధిల్లాలని, మా బండ్లు తీయ్యద్దు,మా పొట్టకొట్టవద్దు అని ప్లే కార్డు చేత బూని ధర్నా నిర్వహించారు.

### 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు తగిన బుద్ది చెప్పాలని ఆయన కోరారు. 9న రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### 1 వ తేదీ నుంచి ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తహం

**చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** జూలై 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తహం గాన సభ నిర్వాహణలో జరుపుతున్నట్లు అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పత్రికా విలేకరులకు తెలిపారు.ఏడు రోజులూ వరుసగా ఇనాక్ సాహితీ సృష్టి దృష్టి, ఆలోకనము సాహి తీ విమర్శ, కొలకలూరి ఇనాక్ సాహిత్యం బహుముఖ తత్వం, ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యం లోకి,కొలక లూరి ఇనాక్ రంధి నవల అవలోకన,కొలకలూరి ఇనాక్ సాహిత్య దృక్పథం,ఇనాక్ రచించిన తిరుప్పాలు ఆళ్వార్ జీవిత చరిత్ర నాటకం ఆవిష్కరణ లు ఉంటాయి అని అయన వివరించారు ప్రతి రోజు సాహిత్య రాజకీయ కళా ప్రముఖులు అతిథులుగా పాల్గొని గ్రంథాలు ఆవిష్కరిస్తారు అని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్ నెం.17, K.Z, G.H.M.C, ఖైరతాబాద్, హైదరాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నిట్ నెం: 12/EE/CIRCLE No.17/KZ/GHMC/2025-26, తేది: 26.06.2025.
పని యొక్క పేరు : సివిల్ పనులు (14సం.లు). అంచనా మొత్తం/ECV : రూ.250.30 లక్షలు. ప్రారంభ తేది డౌన్‌లోడ్ ముగింపు తేది, సమయం : క్ర.సం. 02 నుండి 07కు వర కు సేవల కొరకు : 27.06.2025, మ.12.00గం. నుండి 30.06.2025 మ.12.00గం.వరకు మరియు క్రసం. 01, 08& 14: 27.06.2025, మ.12.00గం. నుండి 04.07.2025 మ.12.00గం.వరకు మాత్రమే. అధికారి పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, GHMC తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఇ-మెయిల్ చిరునామా : eec17.ghmc@gmail.com మొబైల్ నెం. 7337557246.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, K.Z, GHMC.
DIPR.NO.4238-PP/CL/ADVT/1/2025-26 తేది: 27.06.2025

**IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**O.S. No. 524 OF 2025**
**Between:**
E. Bharathi and others ...**Plaintiffs**
**AND**
The Tahasidhar/MRO & another ...**Defendants**
To
**Deft No 2: All Concerned**
The Plaintiffs filed the above Suit to declare them as the Legal Heir of Late. Dacha Ravi Kumar R/o Secunderabad. The suit is now posted to 25/07/2025 for the appearance of the All concerned for any objections for the same at 10.30 AM
Please take Notice that if none appear in the above suit on the said date, the same will be decided exparte against you.
**\\ By Order of the Court //**
**SANJAY CHILAKAMARRI**
ADVOCATE, (TS/292/1991)
No 15, 11 Floor, Srinath Complex, S.D. Road, SECUNDERABAD-03
**Mobile No: 9848012870**

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL.**
**O.S.NO. 17 OF 2025**
Between:
**Kairamkonda Hemalatha & 2 Others** ...**Plaintiffs**
Vs.
**The MRO, Shamirpet Mandal, Medchal-Malkajgiri District & Another** ...**Defendants**
To,
**All Concerned.**
Please take notice that the Plaintiffs filed the above suit to declare them as the legal heirs of deceased Kairamkonda Bhojeshwar Rao for their legal status. Any person/s having any claim or objections should appear before Hon'ble Court on **30.06.2025 at 10:30 A.M.** either in person or through counsel. Otherwise, the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
**Sd/- A. YESHWANTH KUMAR**
**Advocate**
H.No.6-289/2, Venkateshwara Nagar, Road No.1, Chintal, Hyderabad - 500 054.
**Ph: 99663 72257**
**Counsel for the Plaintiffs**

**NOTICE**
**IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE : M.M. DISRICT: AT:: MEDCHAL**
**O.S. No. 87 OF 2020**
Between
**B. Nathaniel Sandeep** ...**Plaintiff**
And
**I. Vishnu Vardhan Reddy and others** ...**Defendants**
To
**1. Sri. Ranganagari Raghu Sharma,** S/o. Sri. R. Sunder Rao, Aged about 53 years, Occ: Business, R/o: Flat No.205, Mythri Apartments, Tirumalgherry X Road, Secunderabad.
**2. Oruganti Indirapriyadarsini,** D/o. Sri. Oruganti Anand Kumar Sastry, Aged about 32 years, Occ: Private Employee, R/o. H.No.8-3-22/834, C-78, Madhura Nagar, Sanjeeva Reddy Nagar, Hyderabad-38
...**Defendants No.2 & 3**
Please take notice that, the Plaintiff by name B.Nathaniel Sandeep filed the above suit against the defendants seeking relief "to declare the registered sale deed bearing Document No.4355/2017 Dated 07-04-2017 at SRO, Uppal as null and void and not binding on him, in respect of semi- finished House of Ground + 1 Floor in plot bearing No.3 to an extent of 166.66 Sy.Yards or 139.32 Sq.Mtrs., in Sy.No.1140, 1182 and 1183, situated at Village & Grampanchayat Shamirpet, Shamirpet Mandal Sub-District Shamirpet, the then R.R.District now M.M.District, which is bounded by North: Plot No.4, South: Plot No.2, East: 25'0 Wide Road, West: Neighbour's land, and also for perpetual injunction restraining the defendants from interfering in to the said property. That the suit is posted to 07-08-2025 for appearance of Defendants. That the suit is posted to **07-08-2025** for appearance of Defendants, and the defendants No.2 & 3 above mentioned specifically are directed to appear by either personal or through his/her/their advocate/s on to 07-08-2025 at 10.30 A.M. in the above suit before the HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE: M.M. DISRICT: AT:: MEDCHAL, otherwise the matter will be decide on merits.
(By the Order of the Court)
**Sri Patlolla Sudarshan Reddy,**
**Advocates & Associates,**
O/o: Flat No.301, Devi Mid- Town, 3rd Floor, Hydershakote, Sun-City, Hyderabad.

## సెల్ టవర్ ఏర్పాటును నిలివేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న కాలనీ వాసులు

**హయత్ నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** కాలనీలో జనావాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ నాల్గవ వార్డు సాయినగర్ కాలనీ వాసులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాలనీలోని పడమటి సుధాకర్ రెడ్డి కి చెందిన ఖాళీ స్థలంలో జియో సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టవర్ నుండి వచ్చే రేడియేషన్ ప్రభావం కారణంగా స్థానిక కాలనీ వాసులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై కమిషనర్ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వెంటనే సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## డయేరియాపై అవగాహన కార్యక్రమం : డాక్టర్ తరుణ్ దాస్



ఓఆర్ ఎస్ పాకెట్లను పంపిణీ చేస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు తరుణ్ దాస్ తదితరులు

**మలక్ పేట, జూన్ 27, ప్రభాతవార్త:** శాలివాహన నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 16 నుంచి జూలై 31 వరకు డయేరియా క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ తరుణ్ దాస్ తెలిపారు. గురువారం ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో డయేరియా క్యాంపెనింగ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ఓ ఆర్ ఎస్, జింక్ మందులు అందుబాటులో ఉన్నాయని, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పట్టణంలోని ఇంటింటికి తిరిగి ఈ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మందులు అంగన్వాడి కేంద్రాలతో పాటు బస్తీ దవాఖానాల్లో కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### -మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి



**తుర్కయంజాల్, జూన్ 27 (ప్రభాతవార్త):** హెల్మెట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలపై మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి సాగర్ రహదరిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. వాహనదారులు అందరూ తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని. అనంతరం సాగర్ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి ఫైన్ విధించకుండా హెల్మెట్‌ను అందించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురు నాయుడు, ఎస్ఐ సాయినాథ్ గౌడ్, కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో కాలనీవాసులు భాగస్వామ్యం కావాలి : కార్పొరేటర్



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రాగుల

**వనస్థలిపురం. జూన్. 27.ప్రభాతవార్త :** అభివృద్ధి పనులలో కాలనీవాసులు భాగస్వామ్యం కావాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం జైహింద్ బాబు లైన్ లో రూ.62 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న సి.సి.రోడ్డు పనులకు వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగదీశ్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్ కుమార్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు కాలనీలలో జరుగుతున్నాయని,ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ,దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అభివృద్ధి పనులను కాలనీవాసులు పరిశీలించినపుడే నాణ్యత గల రోడ్లు ఏర్పడతాయన్నారు.అనంతరం కార్పొరేటర్ ను కాలనీ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. విగ్నేశ్వరి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నెలపాటి రామారావు, కాలనీ ప్రతినిధులు బీరం శ్రీధర్,ఉప్పు వెంకటేష్,జాన్,పురుషోత్తం, నరేందర్,స్వర్ణ మాధవి, సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మలక్ పేట ,జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తుందని వికలాంగులు, వయోవృద్ధులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ట్రాన్స్ జెండర్ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. హెలెన్ కెల్లర్ 145వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మలక్ పేట్ నల్గొండ చౌరస్తాలోని జాతీయ దివ్యాంగుల పార్కులోని హెలెన్ కెల్లర్ విగ్రహానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సంస్థ చైర్మన్ మూత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. వికలాంగులకు సంబంధించిన న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి పాటు పడుతామని పేర్కొన్నారు. వికలాంగులకు రుణాలను ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవడానికి పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగుల కోసం రూ.50 కోట్లతో ఉపకరణాలను కొనుగోలు చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, దివ్యాంగ మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందించడానికి రూ.5కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు. సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా హెలెన్ కిల్లర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తరఫున పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. అనంతరం బదిర ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , చైర్మన్ ముత్తినేని వీరయ్య, డైరెక్టర్ శైలజ తదితరులు సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం ప్రభంజన్ రావు, మలక్ పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ అక్బర్, పట్టణ ఆరోగ్య విభాగం ఎస్పీహెచ్ఓ డాక్టర్ బ్రిజ్ ఉన్నిసా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు తరుణ్ దాస్, నాయకులు సైఫూద్దీన్ షఫీ, కొమురెల్లి రాజశేఖర్ రెడ్డి , చౌకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



హెలెన్ కెల్లర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ తదితరులు

## మల్కాజిగిరి సర్కిల్‌కు సంబంధించిన ప్రజాసమస్యలను పరిష్కరించాలి

**మల్కాజిగిరి జూన్27 ,ప్రభాతవార్త :** మల్కాజ్గిరి సర్కిల్ కి సంబంధించిన స్మశాన వాటికల అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైన్ , బాక్స్ డ్రైన్లు, రెండవ దశ సిఆర్ఎంపి రోడ్లు, సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కి కార్పొరేటర్ , బి ఆర్ ఎస్ నాయకులు, వివిధ కాలనీ బస్తీ వాసులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.మారుతి నగర్ నుండి ఏఎస్ రావు నగర్ వెళ్లే రోడ్డు బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అయినా ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానిని వెంటనే పూర్తి చేయాలని . ఇంతవరకు సీసీ రోడ్డు నోచుకోలేని షాదుల్లా నగర్, శాలి బస్తి, యాదవ డైరీ ఫార్మ్ రోడ్, షాదుల్లా నగర్ ఈద్గా , సాయినాథపురం ఈశ్వర్ నగర్ బస్తీలలో అవసరమైన చోట్ల లో సి సి రోడ్లు నిర్మించాలని . హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచాలని భరణి కాలనీలోని స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మించాలని, మహాలక్ష్మి పూరి కాలనీలో సిసి రోడ్లు వేయించాలని, యాప్రాల్ సాయి కృష్ణ నగర్ ఫేస్ టు లో సిసి రోడ్డు వేయించాలని, భూపేష్ నగర్ యాప్రాల్ లో మధుర నగర్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ ఉన్న స్థలము ఆక్రమణ కాకుండా నుంచి కాపాడాలని, వినాయక్ నగర్ లో ముస్లిం స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని పైపులైను వేసి తొవ్వి వదిలేసిన చోట సీసీ రోడ్లు నిర్మించాలని, వీధి దీపాల నిర్వహణ నిర్వర్తించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో దొడ్ల బస్తీ , వసంతపురి కాలనీ, తిరుమల నగర్ కాలనీలలో కమ్యూనిటీ హాల్ అసంపూర్ణంగా ఉన్న కమిటీ హాల్ను పూర్తి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ లో సీసీ రోడ్లు నిర్మించాలని వీధి దీపాల నిర్వహణ చేయాలని మల్లికార్జున్ నగర్ రోడ్ నెంబర్ 9 లో చెత్త వేసి డంపింగ్ యార్డ్ ల తయారు చేస్తున్నారు దాన్ని నివారించాలని మోడల్ గ్రేవ్ యార్డ్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఇండోర్ స్టేడియాలు, నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, జీకే హనుమంతురావు, అమీనుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ ,డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

-ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేశ్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**మేడిపల్లి జూన్ 27 ప్రభాతవార్త ;** మేడిపల్లి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కి నూతన చైర్మన్ కవడపు రామ్ రెడ్డి ,డైరెక్టర్లుగా వంగూరి పరమేష్ ,ఎన్ ఎన్ కె దుర్గ , బండిరాళ్ల భాస్కర్ , సింగం లక్ష్మణ్ , టీ ప్రశాంత్ , శ్రీను నాయక్ ప్రమాణస్వీకారం చేసినారు .ప్రమాణస్వీకారానికి మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ శరత్ చంద్రారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూ డమాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, పీర్జాదిగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొన్నారు . ఈ సందర్భంగా చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ...మా మీద నమ్మకంతో గుడి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రమాణ స్వీకారం చేసినారు . ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బండి రమ్య సతీష్ గౌడ్ , బందారి మంజుల రవీందర్ , బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి , కౌడే పోచయ్య , వీరమల్ల సత్యనారాయణ గౌడ్ , కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి , దర్గా దయాకర్ రెడ్డి, వీ కే నాదం గౌడ్ ,రంగ బ్రహ్మన్న గౌడ్ మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మేడిపల్లి శ్రీ వీర ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , చైర్మన్ రామ్ రెడ్డి , డైరెక్టర్లు

## ఘనంగా ఆషాడ మాస గోరింటాకు సంబరాలు

**ఎల్.బి.నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకొని జరుపుకునే సంబరాలని, ఇది ఒక సంప్రదాయ పండుగలగా తెలంగాణలో జరుపుకుంటారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఐవిఎఫ్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు నాగోల్ కోఆపరేటివ్ బ్యాంకు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని అన్నారు. ఆషాడ మాసం సంబరాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు ఒకరికొకరు పోటీపడి గోరింటాకు పెట్టుకుంటారని తెలిపారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల కాళ్ళు, చేతులు, గోళ్లు, శుభ్రపడతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, గోరింటాకు సంబరాలు ఒక సాంస్కృతిక సంప్రదాయ వేడుకగా పరిగణించబడుతుందన్నారు. ఈ సందర్భంగా గోరింటాకు పెట్టుకోవడంతో పాటు మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మహిళా విభాగం చైర్పర్సన్ ఉప్పల స్వప్న, ప్రధానకార్యదర్శి మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పి.చంద్రశేఖర్‌గుప్తా, అదనపు ప్రధానకార్యదర్శి కటకం శ్రీనివాస్‌గుప్తా, డాక్టర్ నీలా శ్రీధర్, కొడిపాక నారాయణ, బెలిదే రవికుమార్, సంబు కొండయ్య, మణిమాల, నలిని, అర్చన, స్వాతి, రజినీకాంత్, గౌరిశెట్టి ప్రభాకర్, మణిమాల పాల్గొన్నారు.



ఉప్పల శ్రీనివాసును సన్మానిస్తున్న మహిళలు

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీపై బిజెపి అభ్యంతరం

-బడంగ్‌పేట్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన నేతలు

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ వాటాతో పాటు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న ఇందిరమ్మ పథకానికి సంబంధించిన పట్టాలను బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడంపై బిజెపి నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సెక్టార్–1 బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి శుక్రవారం కమీషనర్ సరస్వతిని కలిసి ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని డివిజన్లలో పలువురు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ పట్టాలు ఎలా పంపిణీ చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఇళ్ల పథకానికి కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉన్నందున కాంగ్రెస్ నేతలు ఈ పథకాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం పట్ల తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతల తీరు ఏ మాత్రం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు అనధికారికంగా కాంగ్రెస్ చేస్తున్న ఇళ్ల పట్టాల పంపిణీపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని రామకృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్–2 భాజపా అధ్యక్షుడు రామిడి వీరకర్ణారెడ్డి, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రేసు నర్సింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, నవారు శ్రీనివాస్‌రెడ్డి, కొంతం ప్రకాశ్‌రెడ్డి, సైదులు, తోట నరేందర్‌రెడ్డి, క్యారగారి అరవింద్, ప్రవీణ్‌గౌడ్, అంగళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కమీషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బడంగ్‌పేట్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి

## మన సంస్కృతి, ప్రకృతిని కాపాడుకోవాలి



నియామకపుత్రము అందజేస్తున్న దయానంద్‌గుప్తా, విజయరంగ

**ఎల్.బి.నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** మనసంస్కృతిని మన ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ బొగ్గారాపు దయానంద్‌గుప్తా, జైగణేష్ భక్తి సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. హిందూ పండుగలను ప్లాస్టిక్ రహిత, పర్యావరణ హితంగా జరుపుకుందామని అన్నారు. జైగణేష్ భక్తి సమితి ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో డాక్టర్ విజయరంగ అధ్యక్షతన ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైగణేష్ భక్తి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జైన్‌కుమార్, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, సాయిబాబా ఆలయ కమిటీ సలహాదారులు వనం యాదయ్యతో కలసి పలువురికి నియమాక పత్రాలు అందజేసి, జైగణేష్ భక్తి సమితి పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు పెట్టాలని, ప్లాస్టిక్ నివారణ, కాలనిల్లో పండ్ల మొక్కలు పెంచడం మా సంస్థ ముఖ్య లక్ష్యం అన్నారు. మనసంస్కృతిని, మనప్రకృతిని కాపాడేందుకు మనమందరం సేవాస్ఫూర్తితో, భక్తితో, పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టం జంగయ్య యాదవ్, యార్లగడ్డ వరప్రసాద్, టి.సురేందర్, ఎస్.కృష్ణ మోహన్ రెడ్డి, కర్ణ శ్రీనివాసరావు, కొత్తపేట రేణుకుంట శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వారాహిదేవి మహోత్సవాలు



రాధాధీరజ్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న శ్రీనివాస్

**ఎల్.బి.నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** ఆర్కేపురంలోని కుర్తాళపీఠం శ్రీప్రత్యంగిరాదేవి మందిరములో వారాహీదేవి నవరాత్రులు భక్తుల కులాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ పేర్కొన్నారు. నవరాత్రుల కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు.పీఠాధిపతులు శ్రీసిద్దేశ్వరానందభారతి మహాస్వామి, ఉత్తరాధికారి శ్రీదత్తేశ్వరానందభారతి మహాస్వామి వారి ఆశీస్సులతో నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాల్‌శర్మ, నిఖిల్‌శర్మ, సువర్ణలత, అరుణ, జయశ్రీ, కనకవల్లి, రాధ, సరిత, మైథిలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గా మాత దేవాలయంలో ఉచిత వైద్య శిబిరంన



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సునీల్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని శ్రీ విజయదుర్గా మాత దేవాలయ కమిటి ప్రతినిధి సునీల్ రెడ్డి అన్నారు. సైదాబాద్ డివిజన్ మాతా మైదాన్‌లోని దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్న పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది క్వాంటమ్ థెరపీ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

## నాలాపై అక్రమ నిర్మాణాలు తొలగించిన హైడ్రా



జెసిబితో నాలాను పునరుద్దరిస్తున్న దృశ్యం

**సైదాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ బాలాజినగర్‌లోని నాలా ఆక్రమణకు గురికావడంతో వర్షాకాలంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు శుక్రవారం నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అక్రమ నిర్మాణాల తొలగింపుతో వరదనీరు సాఫీగా వెళ్లడానికి మార్గం సుగమం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**మల్కాజిగిరి జూన్27 ,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడు పవర్ సురేష్ కు 60000 మంజూరైన చెక్కును మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, చిందం శ్రీనివాస్, శివ గౌడ్ ,రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



బ్లడ్ ప్రెషర్ పరీక్ష చేయించుకుంటున్న కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్‌లో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్‌తో పాటు అధికారులు, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది బిపి, షుగర్ ఇతర సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ జాన్ కృపాకర్, డిఇఇ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వేణు గోపాల్‌రెడ్డి, మేనేజర్ బొమ్మ నాగేశ్వర్‌రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి, టిఎంసి శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మౌనిక, వార్డు అధికారులు, మెప్మా రీసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీనగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ట్రాఫిక్ డిసిపికి వినతి



ట్రాఫిక్ డిసిపికి వినతి పత్రం ఇస్తున్న కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంటేరు నర్సింహారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ రింగ్ రోడ్డులోని గాయత్రీనగర్ క్రాస్ రోడ్స్‌లో ట్రాఫిక్ ఇబ్బందులపై మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీస్ అసోసియేషన్ ఫెడరేషన్ ట్రాఫిక్ డిసిపిని కలిసి వినతి పత్రం సమర్పించింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బృందం ట్రాఫిక్ డిసిసి శ్రీనివాసులును కలిసి సమస్యలు వివరించి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ రోజు రోజుకీ ట్రాఫిక్ విపరీతంగా పెరగడం వల్ల కనీసం రోడ్డు కూడా దాటలేని పరిస్థితి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తరచుగా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వారు డిసిపి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిగ్నల్స్, రోడ్డుపై రంబుల్ స్టిక్స్ ఏర్పాటు, ఎస్కలేటర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రేం చంద్రారెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అయితే వారి వినతికి స్పందించిన డిసిపి ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు పెట్టి మిగతా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ



గాంధీ విగ్రహావిష్కరణలో వనస్థలిపురం లయన్స్ క్లబ్ సభ్యులు

**ఎల్బీనగర్, జూన్,27,ప్రభాతవార్త :** వనస్థలిపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సచివాలయ నగర్ కాలనీ గాంధీ చిల్డ్రన్స్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా డిస్ట్రిక్ట్ 320 బీ గవర్నర్ ఎన్ మనోహర్ రెడ్డి. పిఎంజెఎఫ్ , లయన్ గంప నాగేశ్వరరావు, లయన్ జీవిఎస్ రామయ్య నాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశానికి గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్ట దూరయ్య, ప్రధాన కార్యదర్శి నందకిషోర్, కోశాధికారి అట్లూరి మల్లికార్జునరావు, విగ్రహ దాతలు , లైన్ సభ్యులు, సచివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పింగిలి సాంబశివరావు, మరియు కార్యవర్గ సభ్యులు, హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు డీఎస్ వి ప్రసాద్, మాజీ అధ్యక్షులు కుర్మారావు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**బోడుప్పల్ , జూన్ 27 ప్రభాతవార్త ;** టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్ , సీనియర్ నాయకులు రాపోలు రాములు,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ ,రాసాల వెంకటేష్ యాదవ్ ,గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ ,దానగాళ్ళ అనిత యాదగిరి , బొమ్మక్ కళ్యాణ్ కుమార్ , సుమన్ నాయక్ , మాజీ ప్రజా ప్రతినిధులు నత్తి మైసయ్య ,తోటకూర రవీందర్ యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వం గుప్తా, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ధ్రువీకరణ పత్రాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు : తహసీల్దార్

**హయత్ నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** హయత్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో జారీ చేసే ఆయా ధ్రువీకరణ పత్రాల విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ జానకి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని... తమ కార్యాలయ సిబ్బంది వాటిని విచారించి నివేదిక సమర్పిస్తారాని దాని ఆధారంగా అర్హులకు ధ్రువీకరణ పత్రాలను జరిచేస్తామని తెలిపారు. ఇందులో మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేదని వారిని నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆమె సూచించారు. అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యాలయంలో ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తనకు పిర్యాదు చేయవచ్చని సూచించారు.